Reg. No. 1118. విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 9 5-1945 No, 32

యూరప్ సమరము ముగిసినది

బేషరతుగా నాజీసేనల లొంగుబాటు

REUTER THIRTYFIVE G P 62 M T F

CEREMONEY ONE:-

RHEIMS MAY 7: ALLIES TODAY OFFICIALLY ANNOUNCED THAT GERMANY HAD SURRENDERED UNCONDITIONALLY. REUTER

DRM ASV ..ARR 8,50. P M

REPEATING

రీమ్సు మంత్రి ప్రకటన

ఐసెన్ హోవర్ కార్యాలయంలో యుద్ధవిరమణపత్రంపై సంతకాలు

లొంగుబాటును అంగీకరిస్తూ ఏకకాలంలో అగ్రరాజ్యాధిపతుల ప్రకటన

ప్రాగ్ రంగంలో సోవియటు సేనల ప్రతిఘటింప జర్మన్ సేనల నిశ్చయం?

రీమ్స్, మే 7:

యూరప్ఖండ యుద్ధం సమాప్తమైంది. నాజీ జర్మనీ దాసోహమన్నది. బ్రిటన్, అమెరికా, రష్యాలు మూడింటికీ జర్మనీ బేషరతుగా లొంగిపోయిందని మిత్రరాజ్య అధికార ప్రకటన తెలియజేస్తున్నది. ఈ యుద్ధం 5 సంవత్సరాల 8 నెలల పాటు జరిగింది.

లొంగుబాటు పత్రంపై బ్రిటన్, అమెరికా, రష్యాలు, జర్మనీ కలసి సంతకాలు చేసుకున్నవి. నిన్న (7-వ తేదీ) తెల్లవారు జామున 2-41 గంటలకు (ఫ్రెంచిటైమ్) ఉభయపక్షాలమధ్య యుద్ధవిరామ ఒడంబడిక కుదిరింది.

ప్రస్తుతం ఫ్రాన్సులో ఐసెన్హోవర్ కార్యాలయంవున్న ఒక చిన్న పాఠశాల భవనంలో ప్రతినిధులు ఒడంబడిక పత్రంపై సంతకాలు పెట్టుకున్నారు. నాజీ సైన్యశాఖ కొత్త అధ్యక్షుడు కర్నల్ జనరల్ గుస్టావ్ జోడిల్ జర్మనీ తరఫున సంతకంచేశాడు. జనరల్ ఐసెన్హోవర్ అధ్వర్యంకింద పనిచేస్తున్న మిలిటరీ ప్రధానాధికారి జనరల్ బిడెల్ స్మిత్ "సుప్రీమ్" కార్యాలయం తరఫునా, జనరల్ ఇవాన్ సుస్లోపరాఫ్ సోవియట్ రష్యా తరఫునా, జనరల్ ఫ్రాంకాయ్ సేవెజ్ ఫ్రాన్సు తరఫునా సంతకాలు చేశారని న్యూయార్క్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

యుద్ధ విరామ ఒడంబడికపై సంతకాలు జరిగినప్పుడు జనరల్ ఐసెన్హోవర్ అక్కడ లేడని అమెరికన్ రేడియో ప్రతినిధి లండన్నుంచి బ్రాడ్కాస్ట్ చేశాడు: ఐతే, సంతకాలు జరిగిన తర్వాత, కార్యాలయానికివచ్చి, జనరల్ బిడెల్స్మిత్ తోనూ, జర్మన్ అడ్మిరల్ ఫాన్ ఫ్రీడ్బర్గ్ తోనూ సంప్రదించాడు. "ఈ ఒడంబడికలోని షరతులు ఎంత కఠినమైనవో మీరు గ్రహించగలుగుతున్నారా?" అని జర్మన్ ప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశ్నించాడు. అందుకువారు, "గ్రహించాం", అని సమాధానం చెప్పారు. జర్మన్ సేనలన్నీ మిత్రపక్షాలకు నిర్నిబంధంగా లొంగిపోవాలని అడ్మిరల్ డోనిట్జ్ ఆజ్ఞాపించినట్లు జర్మనుల ఫ్లెన్స్బర్గ్ రేడియో ప్రకటించింది.

హెర్ ఫాన్ రిబ్బన్ట్రాప్ స్థానే నాజీ విదేశాంగ మంత్రిగా పనిచేస్తున్న కౌంట్ ష్వెరిన్ ఫాన్ క్రోసిక్ జర్మన్ ప్రజలను ఉద్దేశించి ఇలా చెప్పాడు:

"దాదాపు ఆరు సంవత్సరాలపాటు అసమాన దీక్షతో జర్మనీ వీరోచితంగా యుద్ధం సాగించింది. [illegible]"

ఈ యుద్ధ విరామపత్రం చరిత్రాత్మకమైనదని, దాదాపు 15 [illegible] రాయిటర్ [illegible] వార్తా [illegible] వ్రాస్తున్నాడు.

కోర్సిక్ ప్రసంగం

[illegible]

(1-వ పేజీ చూడుడు)

హిట్లర్ చావలేదా?

నాజీముఖ్యులతో విడ్కోలు మాటలు అంతర్ధానమౌతున్నానని ఆదేశం

లండన్, మే 8. హిట్లర్ ఎలా కాలం చేశాడని పుకార్లు, కథనాలు లెక్కలేనన్ని ఒకదానివెంట ఒకటి వెలువడుతున్నవి. [illegible]

[illegible]

గోబెల్సు శవం దొరికింది

లండన్, మే 7:

[illegible] సమీపంలో డా॥ గోబెల్సు శవం, ఆతని భార్యాపిల్లల శవాలు [illegible] లండన్ [illegible] తెలుస్తున్నది.

హిట్లరు శవంగాని [illegible] కన్పించలేదు.

మార్షల్ బాక్ శవం

మే 7: 1942 జూన్లో [illegible]

[illegible]

భారత రాజకీయ ఖైదీల విడుదల?

[illegible]

సంగ్రామ నష్టాలు

లండన్, మే 8: [illegible] 1945 [illegible]

[illegible]

ఆర్. ఏ. ఎఫ్. విమానాలు

[illegible]

రాకెట్ బాంబులవల్ల నష్టాలు

[illegible]

పోలెండు మరొకయుద్ధానికి మూలకందమౌతుందా?

లండన్, మే 7: [illegible]

[illegible]

అడ్మిరల్ డోనిట్జ్

నాజీలతరఫున శరణువేడిన నియంత

గ్రాండ్ అడ్మిరల్ డోనిట్జ్ 1913 నుంచి జర్మన్ నౌకావళి సేనాపతి, జర్మనీ యూబోట్లు (జలాంతర్గాములు) తయారుచేయించి ఆనౌకావళికి అధిపతి అయినాడు. ఏభైనాల్గు సంవత్సరాల వయస్సు.

[illegible]

(4-వ పేజీ చూడుడు)

ఆరేళ్ల యుద్ధ చరిత్ర

1939

సెప్టెంబరు 1 : పోలెండుపై జర్మని దండయాత్ర, 3 : జర్మనీపై బ్రిటను, ఫ్రాన్సుల యుద్ధ ప్రకటన.

1940

ఏప్రిల్, 9 : నార్వే, డెన్మార్కులపై జర్మని దండయాత్ర, మే 10 : బెల్జియం, హాలండు, లక్సెంబర్గులపై ముట్టడి. ... [illegible] ... బ్రిటిష్ ప్రధానిపదవికి ... [illegible] ... రాజీనామా. చర్చిల్ పదవీస్వీకారం.

మే, 15 : హాలెండు లొంగుబాటు, 28 : బెల్జియం పతనం, 29 : డన్‌కర్క్‌నుంచి బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియన్ సేనలు ... [illegible] ... తిరోగమనం.

జూన్, 10 : బ్రిటను, ఫ్రాన్సులపై ఇటలీయుద్ధానికి దిగింది. నార్వేనుంచి మిత్ర సేనల తిరోగమనం, జూన్ 14 : పారిస్‌లో జర్మనుల ప్రవేశం, 21 : కాంపేన్ అరణ్యంలో ఫ్రాన్సు జర్మనీలమధ్య సంధిరాయబారాల ప్రారంభం, 25 : ఇటలీతో యుద్ధవిరామ ఒప్పందంపై ఫ్రాన్సు సంతకం; ఫ్రాన్సులో యుద్ధాంతం.

ఆగస్టు, 8 : బ్రిటనకోసం యుద్ధ ప్రారంభం.

సెప్టెంబరు, 15 : లండన్‌పై ... [illegible] ... 27 : జర్మనీ, ఇటలీ, జపానుల 10 సంవత్సరాల ఒడంబడిక.

అక్టోబరు, 27 : గ్రీసుపై ఇటాలియన్ విమానాల విజృంభణ.

1941

మార్చి, 10 : అమెరికా, కౌలు ... [illegible] ... ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు సంతకం.

ఏప్రిల్, 27 : ఏథెన్సులో జర్మనుల ప్రవేశం మే, 10 : లండనుపై ... [illegible] ... విమానదాడి, ... [illegible] ... బ్రిటిషు ... [illegible]


[illegible]

1942

[illegible]

1943

[illegible]



... [illegible] ... మిత్రసేనల విజయప్రవేశ దృశ్యం.

ప్రకటన, 19-30 ; మాస్కోలో కార్డెల్ హల్, ఆంథొని ఈడెన్, మాలొటోవుల సమావేశం. యుద్ధానంతరం ... [illegible] ... విషయంలో ... [illegible] ... అంగీకారం.

నవంబరు 22 : కైరోలో ... [illegible] ... చర్చిల్, చాంగ్‌కైషేకుల ... [illegible] ... సమావేశం.

డిసెంబరు 1 : టెహరాన్‌లో చర్చిల్, ... [illegible] ... స్టాలిన్, సమావేశ ... [illegible] ... డిసెంబరు 24 : యూరప్ ఖండంపై ... [illegible] ... మిత్రబలాలపై జనరల్ ఐసెన్‌హోవర్ ... [illegible] ... సేనాధిపతి నియామక ప్రకటన.

1944

జనవరి 22 : ఇటలీలో అంజియో ... [illegible] ... మిత్రసేనలకు సుస్థిరస్థానం.

ఫిబ్రవరి 23 : ... [illegible]

[illegible]

... [illegible] ... విమానదాడి ... [illegible] ... 12 ... [illegible] ... 15 ... [illegible] ... చర్చిల్ ... [illegible] ... 17 ... [illegible] ... అమెరికన్ల వశం, 18 ... [illegible] ... 19, 20 అమెరికన్ ... [illegible] ... విమానాలు జపాన్ నౌకాదళంపై ... [illegible] ... 20 అమెరికన్ 3 వ, 7 వ సేనల ... [illegible] ... 22 అమెరికన్ 3 వ సేన ... [illegible] ... 24-4 మిత్రసేనలు ... [illegible] ... హంగరీలో 44 ... [illegible]

23 :— ... [illegible] ... 28 :— బ్రిటిష్ ... [illegible]

[illegible]

1945

ఫిబ్రవరి 12 : ... [illegible]

[illegible]

రహస్య ఆయుధాలు

యుద్ధకాలంలో తలుపని విధం పుగా మారణాయుధాలు కొత్త కొత్తవి తయారౌతూంటవి. మన పూర్వగాథల్లో అస్త్రశస్త్రాల పేర్లూ వాటి ప్రయోగోప సంహారాలూ మొదలయిన ఇతివృత్తాలు విని ఇప్పటికీ దిగ్భ్రమ చెందుతూన్నాము. చూస్తే యుద్ధకాలంలో వికసించినట్టుగా శాస్త్రపరిశోధనాజ్ఞానం ఇతర సమయాల్లో వికసించలేదేమోననిపిస్తుంది. ఇప్పటి యుద్ధంలో గూఢాస్త్రాలనేకంతయారైనవి. వీటిలో ముఖ్యమైనవి ఆరు యుద్ధతంత్రం వల్లనే సిద్ధించినవి. వీటి పేర్లు, రాడర్, V-2, రాకెట్, జట్ విమానాలు, రేడియో నిర్దిష్ట బాంబులు, సముద్రాల్లోని మందుగనులు మొదలయినవి. వీటి అన్నిటికీ రాడర్ చాలా ముఖ్యమైనదీ, చాలా మిరుమిట్లు గొలిపేదిన్నీ. అన్నిటికన్నా అద్భుతమైంది, జర్మన్లు కనిపెట్టిన ఎగిరే టెలిగ్రాఫ్ స్తంభాలు. V 2 ఆయుధం. వీటివార్త తెలిసినప్పుడు నమ్మకం కలగలేదు. లోకం విస్తుపోయింది. V-2 ననుసరించే, V-3, V-4 లు వచ్చాయి. ఈ సంఖ్యల కర్థం, సంఖ్య హెచ్చినకొద్దీ హెచ్చుదూరం పోగల్గడమున్నూ, గురితప్పకుండా ఉండడమున్నూ. నగరాలకు నగరాలే వీటికి గురి అయినవి. V-2 మూడువందల మైళ్ల దూరం దూసుకుపోగల్గేది. అంత దూరాన ఉన్న పట్నాన్ని కొట్టగల్గేది. ఈ తారాజువ్వ ప్రసరణాయుధాలవల్ల దూరం లెక్కకు రావడం లేదు. అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా ఈ ఆయుధాలు విసరడానికి వీలు అనిపించింది. బాంబర్లకంటె పిట్ట బాంబులే ఎక్కువ ధ్వంసం చేసినవి. జట్ విమానం గాలి ఆవరణను దాటిపోలేదు. కాని ఈ తారాజువ్వ బాంబుకు అలాంటి అటంకంలేదు. జట్ బాంబును విమానాలతోనూ, విమానవిధ్వంసక అగ్నితోనూ కొట్టవచ్చును. కాని, ఈ తారాజువ్వ బాంబు వీటి అన్నిటికీ అతీతంగా విహరిస్తుంది. ఈ బాంబుల దాడికి రక్షణ అంటూ లేదు. అవి ఎక్కణ్ణుంచి బయలు దేరాయో తెలుసుకొని వాటిని వాటి యంత్రాగారాలనూ ధ్వంసం చేయడం తప్ప మార్గం లేదు. తారాజువ్వ విమానాలు తారాజువ్వ బాంబులంత ఎత్తూ, దూరం ఎగరగలవు. ఇంకొంచెం వేగం పోగలవేమో, కాని తారాజువ్వ బాంబులు అవసరాన్నిబట్టి వంద మైళ్లు ఎత్తుగా ఎగరగలవు. వాటి వేగానికి వాటి లోహపుకమ్ములు కొలిమిలో నిప్పుల్లాగా మండేవి.


“విద్యుత్సిరంగి” అనేది మరొకటి, ఇది మిత్రసేనలు కనిపెట్టింది.

మందుగనుల సంగతి వెనకటి యుద్ధంలోనే తెలిసినా మొదట్లో ఉపయోగించింది, జర్మని, కాని మిత్రరాజ్యాలు దాన్ని అడ్డుకొనే విధానాన్ని తెలుసుకొన్నవి.

సగటిపూట లండను మీద బాంబులు పడకుండానూ, రాత్రిపూట పడేవి తగ్గటానికిన్ని రాడర్ ఇంగ్లండుకు బాగా ఉపయోగపడింది. దీనివల్ల విమానాలు రాత్రిపూట మేఘాలపైన గూడా చూడగల్గేవి. దీని కథ ఇప్పటిలో చెప్పటానికి వీలులేదు. శాంతి సమయంలో దీని ప్రయోగం ఎలాఉండేదీ చెప్పలేము. ఈ విధంగా ఒక్క మారణాయుధాల్లోనే కాకుండా, యుద్ధంలో ఉపయోగపడే ప్రతివస్తువులోనూ ఎన్నో మార్పులు చేశారు. ఇన్నీ అన్నీ అని చెప్పటానికి లేదు. వేలకొద్దీ కొత్తవి వచ్చాయి, ఇవి ఎంత వేగంగా మారిపోతున్నవంటే కొత్తవి అనుకొన్నవి పాతవి కావటానికి ఎంతో వ్యవధి పట్టడంలేదు.

అగ్నిప్రసరణశక్తి విం[illegible]గా విజృంభించిందే, వర్ణనాతీతం. అన్ని కొత్తవాట్లోకీ పరమరహస్యంగా ఉన్నది, మిత్రరాజ్యాలూ జర్మనీ జలాంతర్గాములను తీర్చినవిధం.

విజయ కారకులు



స్టాలిన్, రూజ్‌వెల్ట్, చర్చిల్

మంచికిగాని చెడ్డకుగాని రూజువెల్టు, స్టాలిను, చర్చిలు, యీ ముగ్గురు ప్రపంచంలోకల్ల మూడు ప్రధాన రాజ్యాలకు నాయకులై ప్రపంచంలోకల్ల అగ్రగణ్య ప్రతిభాశాలులైనారు. ఆ ముగ్గురి యొక్క స్నేహభావము వారిలో వారికి భిన్నాభిప్రాయము లున్నప్పటికి వారు ముగ్గురు ఒక్క మాటమీద నిలువబడటం వల్లనే ప్రపంచమునకు సంభవించిన ప్రళయమును తప్పించి నేడు శాంతి ప్రతిష్ఠాపన చేయుటకు సాధ్యమగుచున్నది.

ఫ్రాంక్లిన్ డెలానో రూజువెల్టు, జోసఫ్ స్టాలిన్, విన్‌స్టన్ చర్చిల్ వీరు ముగ్గురివల్లనే ప్రపంచ చరిత్రకు నూతనాకృతి ఏర్పడింది.

వారి ముఖబింబములు మాపని వారు లేరు. వారి కంఠస్వరములు అందరికీ తెలిసినవే. ఈరోజున వారు ఏ నగర వీధులలో నైనను తిరుగుచున్నట్లయితే, వారిని వెంటనే జనులు గుర్తుపట్టగలరు. లోకానికి వారు అంత చిరపరిచితులైనారు. యుద్ధారంభం నుండియు అమెరికా రష్యాలకు రూజువెల్టు స్టాలినుల అధిపతులుగానే ఉంటున్నారు. ఇంగ్లాండుకు మాత్రము యీ యుద్ధం మూలంగానే చర్చిలుగారు ఆధిపత్యం వహించవలసి వచ్చింది. వారు ఎటువంటి రాజ్యాంగతంత్ర సమర్థులో అంతకంటె ఎక్కువ యుద్ధతంత్ర సమర్థులని నేడు యావత్తు ప్రపంచానికి కరతలామలకమైనది. కాని, శాంతి ప్రతిష్ఠాపనలో కూడా వీరి సామర్థ్యం ఇంకా బుజువుకావలసి యున్నది. ఈ ముగ్గురు నాయకులు ఒక్కమాట మీద నిలువబడుటయే కాదు. వీరి సైన్యాలు వీరి సంకల్పానుసారం ప్రవర్తించినవి. ఈమూడు రాజ్యాల ప్రజలు విజయసాధనమే పరమ లక్ష్యముగా తమ నాయకులకు అండగా నిలువబడిరి.

మొదటిలో వారు ముగ్గురు కలిసికొన్నప్పుడు పరస్పర విశ్వాసము వారిలో వృద్ధి పొందినది. వారు యాల్టాలో తిరిగి సమావేశమైనప్పుడు నిజమైన స్నేహభావము వారిలో పెంపొందినది. ఈముగ్గురు నాయకుల రాజకీయతత్వ వైఖరిని పరిశీలిస్తే వారు ఏవిధంగా ఏకీభవింపగల్గిరో బోధపడుతుంది.

స్టాలిను

జోసెఫ్ స్టాలిను జీవితం మరొక పంథాలో ప్రారంభమైంది. మరొక పరిస్థితిలో ప్రవర్తించింది. ఆయన రాజకీయ రంగంలో ప్రవేశించి చాలా సంఘర్షణపడి పైకి వచ్చాడు. వాక్స్వాతంత్ర్యంలేదు. జారిస్టు అధికారుల బెదరింపుల క్రింద నిత్యభయకంపితుడై కాలముగడిపి యున్నాడు. చాటుమాటునదాగి కుట్రలు చేశాడు. నోరువిప్పి మాట్లాడితే తుపాకులతో కాల్చి చంపివేస్తారనే భయంతో సంచరించాడు.

ఆయన సంపాదించిన అధికారంలేదు. కొత్తగా తనమూలంగా బ్రహ్మాండమైన కార్యమేదో జరుగుతనే అహంకారమూ లేదు. సామ్యవాదంలో తనకు పూర్వం పెద్దలు నిర్ణయించిన సిద్ధాంతములనే ఆయన అమలు జరుపుతూ ఉన్నాడు. ఆ గురుపరంపరకు తాను శిష్య ప్రశిష్యుడనని చెప్పుకుంటూ ఉంటాడు. “స్టాలినిజం” అనే పేరులో తాను స్థాపింపదలంచుకొన్న క్రొత్త సిద్ధాంతం ఏమీ లేదు. ప్రజలను చూస్తే ప్రజానాయకులకు ఎప్పుడైతే భయంగా ఉంటుందో అంతకన్నా ఆ ప్రజానాయకుని బాధించే భయం మరొకటి ఉండదని స్టాలిన్

6 వ పేజీ చూడుడు.

రూజువెల్టు

చికిత్సలేని యాలిబాధ ఉన్నప్పటికీ రూజువెల్టు అంగీకరించాడు. ఆయన తన శరీర దుర్బలత్వమునే ఎంతో పట్టుదలతో జయించగలిగాడు. కనుక సాంఘికబాధల కన్నింటికిని చికిత్సచేయవచ్చునని ఆయనకు ధైర్యం ఉంది. ప్రజలకు దుర్భరావస్థలు రాకుండా రక్షించటమే ప్రజాస్వామ్య ధర్మమని ఆయన సిద్ధాంతం. ఆయన రెండోసారి అమెరికా ప్రెసిడెంటుపదవి వహించినప్పుడు ప్రారంభోపన్యాసములో ఇలా అన్నాడు.

మానవకోటి సౌఖ్యానికి ఆధారభూతములైన శాంతిభద్రతలు స్థిరంగా ఏర్పడే కాలం త్వరగా సిద్ధించవలెను. ఆలక్ష్యం తోనే నేనున్నూ నా ప్రభుత్వవర్గమున్నూ నిరంతర కృషిచేయవలసియున్నది. రూజువెల్టుకు కార్యక్రమ పథకములను తయారు చేయడంలో ఆసక్తి ఎక్కువకాని సర్వాధికారం తాను వహిస్తూ నియంతవలె వ్యవహరించడం ఆయనకు గిట్టదు.

“డిక్టేటరులంటే ఎటువంటివారో నాకు బాగా బోధపడింది. అమెరికా సంయుక్త రాష్ట్రములవంటి రాజ్యముయొక్క పూర్వచరిత్ర గమనిస్తే నియంతాధికారం అసంభవమని గ్రహింపవలెను. ఈ ముగ్గురు నాయకులు ...

6 వ పేజీ చూడుడు

చర్చిలు

విన్‌స్టను చర్చిలు, ఎప్పుడున్నూ సద్యఃకార్యావసరముల మీదనే తనదృష్టి కేంద్రీకరించి వెంటనే చేయవలసిన పనిఏమిటో ముందుగా నిర్ణయిస్తాడు.

పార్లమెంటులో సంబంధించిన పార్టీ వ్యవహారాల మూలంగా మామూలుగా కలిగే ప్రతిబంధకములను ఆయన లక్ష్యం చేయడు. ఇంగ్లాండును యుద్ధానికి లేగారు చేయడంలో మామూలు వ్యవహార వాంఛన మర్యాదలనుకూడా అతిక్రమించి కార్యం సాధించాడు.

నౌకాబలం, సైనికబలం, రాజకీయ రాయబారవర్గం, వీనిన్నిటిని, కట్టుదిట్టం చేసి పునర్నిర్మాణం చేయడంలో పెద్దరికంగాని, గొప్పకుటుంబాలవారి ఆశీస్సులుగాని ఆయన పాటించకుండా సమర్థులైన వారికే పెద్ద అధికారాలు ఇచ్చాడు.

శత్రు దురాక్రమణవల్ల ప్రమాదాలు రానున్నవని గ్రహించిన వారిలో చర్చిలు మొట్టమొదటివాడు. లాలించడంవల్ల యుద్ధప్రమాదం రాకుండా చేయుటకు సాధ్యంకాదని ఆయన 1936 సంవత్సరంలోనే చెప్పాడు. ప్రపంచంలోని ప్రజాస్వామ్య రాజ్యాలను తన

6 వ పేజీ చూడుడు

నాజీల ఘాతుకకృత్యాలు

న్యూయార్కు, మే 2: ఈ మహాసంగ్రామాంత్యదశలో జర్మనునిర్బంధప్రవాసాలగాథల అత్యుక్తిగా చెప్పటం కష్టం. వాస్తవమైన విషయాలను నిర్లక్ష్యం చెయ్యటం గూడ తప్పే. అక్కడ జరిగే ఘోరాలు అచ్చులో వెక్కరానివి. చెబితే నమ్మరానివి. ఊహింపశక్యంకానివి. ఈఘోరాతిఘోర విషాదగాథ విన్నప్పుడు నల్లుజలదరించి, నాగరిక రాజ్యాలు అసురికరాజ్యాలను దండించ పూనిన దీక్ష సవ్యమైందేనని బోధపడుతుంది.

నమ్మటం, నమ్మకపోవటం అనే మాటేలేదు, ఎవరికైనాసరే. ఇవి వాస్తవంగా జరిగినయి. వాస్తవాలు. అవిగో హింసకు గురి అయిన నగ్న కళేబరాలు-అవిగో రక్షింపబడిన జీవాలు. అవే హింసాప్రయోగాస్త్రాలు, పరికరాలు, కొక్కేలు, కొరడాలు, ప్రత్యేకం సృష్టించిన క్రిములు, అవే మహాశ్మశానాలు. ఈ ఈ ఘోరకార్యాలు చేసిన పశువులు ఇదుగో.

గార్డెలెగెన్‌లో 320 మందిని నిలువునా కాల్చేశారు. ఈ దారుణస్థలాన్ని చూసి ఒక అమెరికన్ కాల్బలానికి చెందిన యోధుడు ఇల్లా అన్నాడట. ఇది చూడక ముందు ప్రచారం అనుకోవచ్చు. కండ్లారా చూశాక అల్లా ఎల్లా అనుకోవటం. అవిగో కళేబరాలు అవే అస్థిపంజరాలు.

అమెరికన్ ఫోటోగ్రాఫర్లు ఈ ప్రవాసాల చిత్రాలు తీసుకున్నారు. ఇక కాదని ఎవరంటారు. గార్డెలెగన్, బుకెన్‌వాల్డ్ ఆర్ద్రిఫ్ల ప్రవాసశ్మశానాలను వార్తా ఫిల్ములుగా అమెరికాలో చూపిస్తున్నారు.

ఈ కృత్యాలుచేసిన జర్మనులను క్రూరులందామా? అంతకన్న ఎక్కువఅనాలా? జర్మను పౌరులు కూడా తమ పేరిట జరిగిన ఈ అకార్యాలను చూచి దిగ్భ్రమచెందుతున్నారు. కాని వారంతా అది తమ శ్రేయస్సుకే చేస్తున్నారని ఊరుకుండిపోయారు. క్రయిస్తవమతంలో భక్తి తాత్పర్యాలు లేని, పశుబలమే ప్రధానంగా గలిగినట్టి ప్రభుత్వాన్నే పరమావధిగా ఆరాధించేటువంటి ముతాదార్ల కృత్యాలివి. జర్మను ప్రజలు ఇవేమీ మేమెరుగమని ఏ ముఖంతో చెప్పగలరు.

వీటన్నిటినీ చూస్తే మిత్రరాజ్యాలు జరిపే పోరాటం న్యాయమైందీ, యుక్తమైందీ అనీ ఎంతోమందికి తెలుస్తుంది. ఇతరుల మాదిరిగానే జర్మన్లు కూడ అనుభవిస్తారు. అందుకు తిరుగు లేదు. అల్లాంటివారిని లోకం సైరించదు.

(వాల్టర్ విల్లిస్)

కార్పొరేషను శానిటరీ ఇంజనీరు

ఇంగ్లండునుంచిరప్పిస్తారా?

మదరాసు, మే 7: అవసరమైన వుద్యోగాలన్నిటికీ ఇంగ్లండునుంచి ప్రవీణులను రప్పించే విషయమై మద్రాసుప్రభుత్వం పాలోచిస్తున్నారు. మద్రాసుకార్పొరేషనుకుగాను సమర్థులైన శానిటరీ ఇంజనీయరును ఇంగ్లండునుంచి పిలిపించడం మంచిదని పబ్లికువర్క్సు ఛీఫ్ ఇంజనీయరుగారి అభిప్రాయమట. ఈ విషయమై కార్పొరేషనుసభవారి అభిప్రాయమేమో తమకు తెలియజేయవలసిందిగా ప్రభుత్వం వారు కమిషనరుగారిని కోరినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర స్వాస్థ్యం

కలరా, మశూచి, ప్లేగ్ వ్యాధులవల్ల ఏప్రిల్ 21 పర్యంత వారంలో 633 మంది రాజధానిలో మరణించారు. కలరా ముఖ్యంగా పశ్చిమ గోదావరిలోనే కన్పించింది. మశూచి తంజావూరు, విశాఖపట్నం, ప. గోదావరి, కోయంబత్తూరు, మలబారు, సేలం, చిత్తూరు, రామ్నాడు, గుంటూరుజిల్లాల్లో వ్యాపించిఉంది. ప్లేగు చిత్తూరుజిల్లాలో ఉంది.

	సోకినవారు	చావులు
కలరా	257	154
మశూచి	3100	468
ప్లేగ్	25	11

✤ వివిధరంగములలోని మిత్రసేనానులు ✤



జనరల్ క్లార్క్

అమెరికా లెఫ్టినెంట్ జనరల్సులో కెల్ల చిన్నవాడు, ఇటలీలో 5 వ సైన్యం నడిపి, శత్రువున్నీ రోమునీ జర్మన్ల బారినుంచి విడిపించాడు. చూస్తేనే సేనానిగా అనిపిస్తుంది. పొడుగ్గా వుంటాడు, వేషాన్ని గురించి శ్రద్ధ ఎక్కువ. గొప్ప సేనానులు నలింగ్టన్, వాషింగ్టన్‌లకు మల్లే ఇతనికి జాగ్రత్త ఎక్కువ. ఎప్పుడూ సమరాంగణంలో ఉండాలని కుతూహలం, అందువల్ల ‘సేనాగ్రసేనాని’ అని ఇతనికి పేరు. ఉపద్రవ స్థలాల్లో ఉండటం ఇతనికి సరదా. 1942 లో రహస్యంగా జలాంతర్గామిలో ఉత్తరాఫ్రికాకు పోయాడు. చాలా సాహసమైన విషయం ఇది. సిపాయీల విషయం బాగా తెలుసుకొన్నాడు. [illegible]

జనరల్ అలెగ్జాండర్

స్ఫురద్రూపి, కొంచెం భారీగా ఉంటాడు, ఎర్రవాడ్గా ఉంటాడు. సరసుడు, మర్యాదస్థుడు, ఇతడు జనరల్ సెహరాల్డ్ ఆర్. ఎల్. జి. అలెగ్జాండర్. ఉద్యోగపు టెక్కు లేకపోలేదు, బాధ్యతలు తెలుసు, కాని అహంభావికాడు. మెల్లగానే మాట్లాడుతాడుగాని, పటువుగా ఐసెన్‌హోవరులాగానే కుండబద్దలుకొట్టినట్లు మాట్లాడుతాడు. మాట్లాడుతూ, హావభావాలకు అనుగుణంగా భంగిమాలు పెడతాడు. [illegible] సేనానుల ముఖ్య కర్తవ్యం అంటాడు.

మార్షల్ ఝుకోవ్

1941 లో మాస్కో పురద్వారంనుంచి జర్మనులను విసిరి వెనక్కి కొట్టాడు. 1942 లో స్టాలిన్‌గ్రాడును దక్కించాడు. 1943 లో లెనిన్‌గ్రాడ్ ముట్టడి విడిపించాడు. 1944 లో జర్మనులను కార్పేథియన్ కొండల పట్టించాడు. 1945 లో బర్లిన్ ప్రవేశించాడు. ఈ వీరాగ్రణి మార్షల్ గ్రెగరీ కాన్స్టాంటినోవిచ్ ఝుకోవ్. సోవియట్ యూనియన్ మారుషు. రష్యాలో చాలా ప్రముఖస్థానంలో ఉన్నాడు. రక్షణ విధానానికి ఉపాధ్యక్షుడు. యుద్ధమంత్రాంగంలో స్టాలిన్‌కు సమ్మిత సలహాదారు. ఎన్నడూ ఉపన్యాసాలు చెయ్యడు, పలుకుబడిలోకి రావడానికి జడుస్తాడు. మాస్కోని శత్రువు ముట్టడిస్తున్నప్పుడు మాత్రం కొద్దిగా మాట్లాడాడు. సిబ్బంది నంతటినీ పిలిచి ఇలా చెప్పాడు. “చేసుకెళ్తండి! మాస్కో పడిపోదు, అని ప్రతిజ్ఞ చేయండి” అన్నాడు, అంతే. రష్యన్‌లు పట్టుకొన్నాడు. రష్యన్ పోతే బర్లిన్‌లో సరెండరయినట్లే అని హిట్లర్ మొత్తుకొన్నాట్ట. (6 వ పేజీలో)



మార్షల్ రొకొస్సొవ్‌స్కి


మార్షల్ ఝుకోవ్ దక్షిణోత్తరంగా విక్రమిస్తున్నప్పుడు కొనివ్‌తోబాటు రొకొస్సొవ్‌స్కి ఉత్తరాన ఉన్నాడు. కాన్‌స్టంటైన్ కాన్‌స్టంటినోవిచ్ రొకొస్సొవ్‌స్కి అజానుబాహుడు. తీగ సాగినట్లుంటాడు. చూస్తే 50 ఏళ్లవాడనిపించదు. వార్సాలో ఎంజన్ డ్రైవరు కొడుకు, జార్‌సేనలో సేవించాడు. ఇంతలో విప్లవం వచ్చింది. ఇతడి శూర ప్రతాపాలు చూపే కీలు చిక్కింది. దరువాత తరువాత గుర్రపుసేన, యుద్ధతంత్రం బాగా పఠించాడు. ఇతడెన్ని మిలిటరీ విద్యాశ్రీ దళలోనే కనిపెట్టాడు ఝుకోవ్. 1941 జూన్‌నుంచి దరాపడాపైవచ్చాడు.

మాస్కో యుద్ధారంభాన ఆస్పత్రిలో రోగుడై కోలుకుంటున్నాడు. ఐనా సరే పొనియ్యకుని స్టాలిన్‌ను వేడుకున్నాడు. సేనానులతో మంతనం చేస్తున్న స్టాలిన్ ఫోటో అప్పట్లో వచ్చింది. అందులో వలకు వాసెనకట్టి రొకొస్సొవ్‌స్కి స్టాలిన్ ప్రక్క కనిపిస్తాడు. (6 వ పేజీలో)

మార్షల్ కొనివ్

ఉక్రేన్ రెండోసైన్యం నీపర్, బగ్, నీస్టర్ నదులమీది జర్మన్ రక్షణాలను తుప్పలు తిప్పలుచేసి, బెస్సరేబియా రాష్ట్రం ముట్టడించడం అప్పట్లో అద్భుత విషయం. అది జయప్రదంగా నిర్వహించినందుకే ఇతనికి మార్షల్ బిరుదం వచ్చింది. ఎలాంటి సేలమీనైనా నిర్వహించగల సామర్థ్యం ఉంది. హిట్లర్ రష్యామీదికి వచ్చేప్పటికి నోమెల్ ప్రాంతంలో ఉన్నాడు. ఖరద [illegible] ఇతనికన్న బాగా ఎవడూ యుద్ధం చెయ్యలే దనిపించింది. వ్యూహరచనలోనూ నిర్వహించడంలోనూ చాలా చాకచక్యం చూపించాడు. 1943 లో దక్షిణానికి పోయినప్పుడు స్థలభేదం లెక్కచెయ్యలేదు. ఓరెల్, బయల్‌గొరాడ్, ఖార్కోవులను వరసగా పట్టుకొన్నాడు. డోనెజ్‌బాటి వోర్‌స్కలా జేరి పొల్టావా వద్ద వెనక పీటర్ ది గ్రేట్ స్వీడన్ రాజు 12 వ చార్లెసుని ఎక్కడైతే ఓడించాడో అదేచోట జర్మన్లను ఓడగొట్టాడు.


6 వ పేజీ చూడుడు



ఐసెన్‌హోవర్

శక్తిమంతుడు, కొట్టవచ్చినట్టుంటాడు. ఏదో చేయాలని తపనపడుతూ ఉంటాడు. ఎంత భారపుపనులైనా అంగలు వేసుకొంటూ చేస్తాడు. కింద ఉద్యోగస్థులతో స్నేహంగా ఉంటాడు. సేనాధికారుల కన్న సలహా చెప్పి ఉపదేశించేవ మార్గాన పెడతాడు. ఏదైనా పని భంగపడ్డప్పుడు, ఉద్రిక్తులు అపలు జరగనప్పుడూ [illegible] ఎంత సరసమైన వారికైనా సమన్వయం చేస్తాడు. [illegible]

(6 వ పేజీ చూడుడు)



మాంట్గుమరీ

ఇతడు ఎప్పుడూ నేను నేను అంటూ ఉంటాడు. అహంభావంవల్ల ప్రయోజనం ఎంతో తెలుసు. మహాకష్టపడతాడు. అదే అతని ప్రతిభ. నాబుసరి మనిషి; పేరు ప్రఖ్యాతులంటే ఇష్టం. సైన్య విన్యాసం బాగా తెలిసినవాడు. సైనికులకు యుద్ధకాంక్ష ఎప్పుడూ కనపడుతూ ఉండాలంటాడు. మంచిసేనానికి రెండు లక్షణాలు అవసరం అంటాడు. “సిబ్బందికి ముఖ్యుడు గట్టివాడుగా ఉండాలి, అన్నిట్లోనూ ఆడంబరం వదిలెయ్యాలి. మూజువాణీ ఉత్తరువులతోటే పనిజరిగేట్టు చూడు. కాగితాలతో వ్యాపకం కూడదు. అప్రస్తుత విషయాలు మరచిపో, వాటిమీద ధ్యాస ఉంచకు, [illegible]

గంటల పంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ ద్వాదశి
1945 సం॥ మే 9 బుధవారం

బు॥ ద్వా ప 10-32 శే వర్జ్యం తె 4-42 న సా 5-36 మొ 7-5 కు.

బ॥ త్రయోదశి మే 10 గురువారం

సు॥ త్రయ 7-56 తదు తె 5-17 అశ్వ రా 2-51 వర్జ్యం రా11-8 మొ 12-37 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ ద్వాదశి
బుధవారము

ఆ రేండ్లు!

జర్మనుల శరణాగతి.

ఐరోపాయుద్ధ పరిసమాప్తి.

వివిధరణరంగాల్లో జర్మను సైనికుల అస్త్రసన్యాసం.

మిత్రరాజ్యాధిపతుల విజయ సందేశం.

నేటివార్తాపత్రికలలో ప్రధాన శీర్షికలీ పైన పేర్కొన్నవి.

ఇవి కేవల వార్తలు కావు. కనీసం మరొక నూరు సంవత్సరాలవరకు ప్రపంచస్థితినీ, గతినీ మార్చేటందుకు సమర్థమైన విశేష వార్తలు. పాశ్చాత్యజాతుల భవితవ్యాన్ని, ప్రాక్పశ్చిమ దేశాల భవిష్యత్సంబంధాన్ని నిర్ణయించగల ఘట్టాలు.

* * *

1939 సెప్టెంబరు 3 తేది ప్రపంచం, కనీసం ఐరోపాఖండం యావత్తూ, ప్రచండమైన ఆహవరంగంగా మారింది. 1945 మే 7 తేది ఐరోపా యుద్ధం పరిసమాప్తమైంది. భావిచరిత్ర కారుడికి తేదులు రెండూ అత్యంత ప్రధానమైనవి. ఈ రెండు తేదులమధ్యా చరిత్ర చిత్రగతిని నడిచింది. సృష్టిస్థితిలయాలు అసాధారణంగానూ, అసమాన వేగంతోనూ, వక్రగతిని ప్రవర్తిల్లినవి.

* * *

రమారమి ఆరుసంవత్సరములు! రాజులు కింకరులైనారు. కింకరులు రాజులైనారు. రాజ్యములు తలకిందులైనవి. దేశపుటెల్లలు తుడిచివేయబడినవి. మనుష్యుల మానసములు అయోమయములైనవి. ఐరోపాఖండం యావత్తూ మానవరక్తంతో తడిసి కరుడుగట్టింది.

* * *

మొదటి ప్రపంచ సంగ్రామం నాలుగు సంవత్సరాల మూడు మాసములు జరిగింది. ఆయుద్ధంలో 80 లక్షలకు పైగా యుద్ధరంగంలోనే హతులైనారు. మరొక రెండుకోట్లపైచిలుకు దుర్భరమైన యుద్ధపరిస్థితులకు తాళలేక గతించారు. ఇంకెన్ని కోట్లమంది నిరాహారులూ, నిరాశ్రయులూ, నిరంతరక్లేశముల పాలైనారో లెక్కలేదు. రెండవ ప్రపంచ యుద్ధం రమారమి ఆరేండ్లు జరిగింది. వెనుకటికంటె ఎక్కువదేశాలీయుద్ధంలో పాల్గొన్నవి. వెనుకటికంటె ఘోరమారణయంత్రాలీమారు ప్రయోగించబడినవి. ఎన్నికోట్ల ప్రాణులీ యుద్ధానికి బలి అయినవో, ఎన్నికోట్లమంది వికలాంగులైనారో, ఇంకెంద రీయుద్ధఫలితంగా జీవితాన్ని దుఃఖభాజనంగా చేసుకున్నారో అప్పుడే నిర్ణయించటానికి వీలుండదు.

* * *

ఆరు సంవత్సరాల యుద్ధం మానవులలో మైత్రిన్యాన్ని చంపివేసింది. భావనాశక్తిని పడటగలిపింది. పశుప్రవృత్తిని పెంపొందించింది. ఎడతెగని యుద్ధపరిస్థితి కలవడి దీనినే సహజధర్మంగా పరిగణించే దుస్థితిలో వున్నారు ప్రజలు. ఆరు దీర్ఘసంవత్సరాలు పెనుచీకటి. కాళరాత్రి. కన్నులుండీ చూడలేని దుస్థితి. ఉన్నట్లుండి, హఠాత్తుగ దృష్టిని కోల్పోయి, కొన్ని సంవత్సరముల అనంతరం తిరిగి చూపువచ్చిన వాని స్థితి ఎట్టిదో నేటి ఐరోపాఖండస్థితి అట్టిది. ఈపరిస్థితికి నవ్వవలెనో ఏడ్వవలెనో తెలియని అయోమయావస్థలో వున్నారు మృత్యుముఖంనుంచి బయటపడిన పాశ్చాత్యప్రజలు. పడరాని యిడుమలుపడి చైతన్యముడిగినందున, నవ్వేటందుకు సైతం శక్తిని కోల్పోయినారు.

* * *

ఐనప్పటికీ, ఐరోపాయుద్ధమంతమైనందుకు శాంతికాముకమైన జగత్తు యావత్తూ సంతసిస్తున్నది. ఇంతటనైనా శాంతిపర్వం ఆరంభం కావచ్చునని మనఃస్ఫూర్తిగా ఆశిస్తున్నది. ఇంతవరకు పాశ్చాత్య మానవ వీథుల రాజ్యమేలిన సామ్రాజ్యతృష్ణ, భోగలాలసత, జాత్యహంకారాదులకింతటితో స్వస్తి చెప్పబడునేమో అని యావద్విశ్వము అట్టి సుముహూర్తాని కెదురు చూస్తున్నది.

* * *

హిట్లరు, ముసోలినీలు లోకకంటకులన్నమాట నిస్సంశయము. కాని, వీరిద్దరు వ్యక్తిమాత్రులు కారు. ఒక ప్రపంచపరిస్థితికి, ఒక కాల ప్రభావానికి, దుస్సహంగా పరిణమించిన ఒక మతానికి, ఒక విశ్వాసానికి, ఒక తిరుగుబాటుకు చిహ్నంగా పరిగణించదగినవారు. వీరు చరిత్రను సృష్టించినవారు కారు. చరిత్రే వీరిని సృష్టించింది. నిమిత్తమాత్రులైన ఈ వ్యక్తులిద్దరూ నశించినంత మాత్రాన వీరి ప్రాబల్యానికి హేతుభూతమైన పరిస్థితి అంతరించినట్లేనా? జర్మనీ, ఇటలీల లొంగుబాటుతో ఐరోపాలోనూ, అశేష ప్రపంచంలోనూ శాంతి నెలకొన్నట్లేనా? శాంతిప్రియులూ, శ్రేయఃకాములైనవారందరాలోచించవలసిన ప్రధానసమస్య యిది.

* * *

'ప్రపంచంలో ప్రజారాజ్యాన్ని సురక్షితం చేయవలెనన్న మహాబాశయంతో మొదటి ప్రపంచ సంగ్రామం నిర్వహించబడింది. కాని, యుద్ధజ్వాలలు సమసినవో లేదో బర్లిన్, రోము, మాస్కో, టోకియోలలో నాలుగు నియంతృత్వాలు పైకి లేచినవి. పాతికేండ్లు తిరిగే లోపుగా మొదటి ప్రపంచయుద్ధాన్ని మరపించగలిగిన మరొక మహాయుద్ధం ఈ మారు యావత్ప్రపంచాన్ని ఆవరించింది. నిజంగా యోచించేట్టయితే 1914 లో ప్రారంభమైన యుద్ధం 1918 లో అంత మవలేదు; 1939 వరకు దృశ్యాదృశ్యంగా వుండి 1939 సెప్టెంబరులో మళ్లీ విశ్వరూపం దాల్చిందని చెప్పవచ్చు. హిట్లరు ముసోలినీ లంతరించినా, జర్మనీ ఇటలీలు దాసోహమనినా, తాత్కాలిక యుద్ధవిరమణ మేర్పడినా, ఈయుద్ధానికి మూలకారణాలైన సామ్రాజ్యపిపాసా, జాత్యహంకారాలు నశింపు కానియెడల ప్రపంచానికి శాంతి చేకూరినట్టుగాని, మరొక ప్రపంచ యుద్ధం మనకంట్లయెదుటనే సంభవించదని గాని చెప్పలేము.

పాశ్చాత్యజాతులలో బలిసిన సామ్రాజ్యకాముకత్వమే నాజీ, ఫాసిజములలో పరాకాష్ఠనందిప్రపంచాన్నంతా కొంతకాలం కంపింపజేసినది. బ్రిటను, ఫ్రాన్సులను గల విశాలసామ్రాజ్యాలు జర్మనీ, ఇటలీలకు కన్నుకుట్టినవి. ఈర్ష్య, అసూయలు మితిమీరినవి. ఫలితమీ ప్రపంచమహాప్రళయం. ఈ సంగ్రామంవల్ల పాశ్చాత్య ప్రపంచం నేర్చుకోదగిన గుణపాఠమేదైనా వున్నదా అంటే ఇకముందు ప్రపంచంలో సభ్యజాతులూ, అసభ్యజాతులనిగాని, స్వతంత్రులు అస్వతంత్రులనిగాని, ప్రాచ్యులు పాశ్చాత్యులనే భేదాలన్నిటినీ సమయజేసి, సామ్రాజ్యాలను త్యాగంచేసి, యావత్ప్రపంచంలో స్వాతంత్ర్య సర్వసమభావాలను అమలు జరపటం తప్ప గత్యంతరం లేదు. సుస్థిరమైన శాంతికి ఇంతకంటె మార్గంలేదు. శత్రుసంహారం మొనరించి, యూరపును కాపాడిన మిత్రరాజ్యాలవారు స్వార్థత్యాగ మొనరించి శాంతిని కూడా సాధించగలుగుతారా?

ప్రథమ ప్రపంచ యుద్ధం
ప్రథమమహాసంగ్రామం

హిట్లరుసేల కొరిగాడు బెర్లిన్ కై పోరు ఆఖరి ఘడియల్లో పడింది. సంధికై హిమ్లర్ చుట్టిచుట్టి తిరుగుతున్నాడు. జర్మనీ రెండవ మహాసంగ్రామం అంత్యమైనది. ఈ సమయమున 1918 లో ఏమి జరిగిందీ ఒక్కసారి జ్ఞప్తి తెచ్చుకు చూద్దాం. నాజి నియంత డొనిట్జ్ శరణార్థి అన్నాడు.

సాలిక్యా క్రితం 1918 నవంబరు 9 వ తేదీన కెయిజరు జర్మనీ ఇప్పటిలాగే మిత్రసేనలు సమ్మెటపోట్లు తింటోంది. 1918 ఆగష్టు నాటికే జర్మను అధిష్ఠాన వర్గం గూడా విజయాశలు తిలోదకాలు విడిచింది. 1917 జూలైలోనే రీచ్‌స్టాగ్ సంధి యత్నం చేయజూచింది. కాని అధిష్ఠాన వర్గం అడమాయించి ఆపుచేసింది.

ఆఖరు క్షణందాకా జర్మను జాతి, వేటగాని దెబ్బ తిన్న క్రూరమృగంలా విజృంభించి పోరజూచింది. ఒక తీరులేకుండా నాశనానికి దారితీసే పుంతలపడింది. నవంబరు 9 న ఇది తారస్థాయికి వచ్చింది. ఆనాడు బెర్లిన్‌లో విప్లవం తలచూపింది. ఒకనాడు జర్మను ప్రజనంతా చెయ్యెత్తి నడిపించిన కెయిజర్ పదవిని పరిత్యజించి భ్రష్టుడుగాక తప్పలేదు. హాలండులోని అతని విరోధులు గద్దెనెక్కారు. జర్మన్ రిపబ్లిక్‌ను స్థాపించారు. నాల్గు సంవత్సరాలు ఐరోపాఖండాన్ని ముంచి, తేల్చి రక్తప్లావితంచేసిన ప్రథమ మహాసంగ్రామం రెండురోజుల తర్వాత శాంతించింది.

నవంబరు 3. కీల్‌లో జర్మను సైనికులు తిరుగబడ్డారు. అనుర్నాడు ఆస్ట్రియాతో ఆయుధ విరమణం జరిగింది. 7 వ తేదీన జర్మను ఆయుధ విరమణసంఘం మిత్రసంస్థల చేరవచ్చింది. 8 న కొంపెన్యీ అడవిలో ఒక రైలు పెట్టెలో మార్షల్ ఫోక్ జర్మను రాయబారులు కలుసుకున్నారు. ఫోక్ షరతులకు ఆశ్చర్యపడి బెర్లిన్‌కు వారొక ప్రత్యాహారుని పంపిస్తారు. 9 వ జర్మనీలో పూర్తిగా అరాచకం, కెయిజర్ పరిత్యాగం. హాలండుకు పలాయనం. 10 న స్పావద్ద ఖరారుగా యుద్ధ విరమణ. 11 న రాత్రి 2 గం నుంచి తెల్లవారుజాముస 5 గం. వరకూ ఫోక్‌తో జర్మనుల సంభాషణలు. సంధిపత్రి సంతకం. 11 న అస్త్రసన్యాసం జరిగింది.

మద్రాసులో విజయోత్సవం

మదరాసు, మే 8: నేడు విజయ ప్రకటన ననుసరించి 12గం॥ మదరాసులో ఎ. ఆర్. పి. భద్రపు బాకా వూదబడెను. చర్చి గంటలు గూడ మ్రోగినవి. రాత్రి 7-30 గం॥ చర్చిలుగారు యుద్ధం ముగిసినట్లు రేడియోలో ప్రకటించుట ననుసరించి; రేపు, ఎల్లుండి కూడా పబ్లికు సెలవుదినములుగా మదరాసు ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఆదివారంనాడు ప్రార్థనలు జరుగును. తరువాత సోమవారంనాడు తిరిగి సెలవొసంగి, సైనికుల కవాతు, గవర్నరు ఊరేగింపు బహిరంగసభ జరుగును. వివరముల కార్యక్రమం తరువాత ప్రకటించబడును.

వ్యవసాయ రాబడిపన్ను ఆక్షేపణలు

మదరాసు వ్యవసాయపు అదాయపు పన్ను చట్టమునకు ఆక్షేపణలు తెలుపుటకు కాలపరిమితి 1945 సం॥ మే 31-వ తేదీ వరకు పొడిగించబడెను.

లొంగుబాటు
(1-వ పేజీ తరువాయి)

నమూ శంకించవలసిన పనిలేదు. మనం అన్నివిధాలా ఇంకా ఎన్నో త్యాగాలు చేయవలసివుంటుంది.

మనం మన బాధ్యతలనుగుర్తించి ఈ భారాన్ని స్వీకరణనుస్తైగా మోయవలసి వున్నది. అంకురాంకురమైన భవిష్యత్తును అధిగమించి మనం ముందుకు పోవాలి. ఇదివరకు మాదిరిగానుండా మనం మన ఐకమత్యాన్ని కాపాడుకుంటాం. ధర్మాన్నే మహోత్తర లక్ష్యంగాను, శాసనంగానూ పెట్టుకొని మన జాతిని నడుపుకుందాం. ప్రపంచంలోని వివిధ రాజ్యాల మధ్య వుండవలసిన ధర్మసూత్రాలనూ చిత్తశుద్ధితో పాటిద్దాము. యూరపియన్ జాతుల కుటుంబంలో చేరివుండాలని మనకు ఎంతపవిత్రమైన ఆశ వుంది? అంతే పవిత్రమైన లక్ష్యంగా మనం పెట్టుకోవాలి. మానవ, నైతిక సాధన సంపదను సంరక్షించి, ఈ యుద్ధంలో సంభవించిన గాయాలన్నిటిని మాన్పుకుందాం. ఈ పద్ధతిని అవలంబించిన పక్షంలో, జర్మనీని ఈనాడు ఆవహించిన విద్వేషభావం స్థానంలో సౌమనస్య వాతావరణం ఏర్పడుతుంది. వివిధరాజ్యాల క్షేమమును మనం కోరి వుంటాము. అప్పుడు మన స్వాతంత్ర్యాన్ని మనం తిరిగి పొందవచ్చు; స్వాతంత్ర్యం లేనిదే ఏ జాతీ పరువు ప్రతిష్ఠలతో జీవయాత్ర చేయలేదు. ఇక మన భవిష్యత్తు నంతటినీ మన అంతశ్శక్తుల అభివృద్ధికై ధ్యానమున్నులమై వినియోగిద్దాము. ఈ అంతశ్శక్తుల ద్వారా మనం ఇదివరలో శాశ్వతకీర్తి ప్రతిష్ఠలను, విజయ పరంపరను సాధించాము. జాతీయ సమగానికి అచంచల దీక్షా బలాన్ని జత చేద్దాము. మనది పాశ్చాత్య క్రైస్తవ నాగరికతకు చెందిన జాతి. మన ఉత్తమ జాతీయ సంప్రదాయాలకు అనుగుణంగా శాంతి స్థాపనకు దోహద మిద్దాము. భగవంతుడు మనకృషికి సహాయపడుగాక! ఈక్లిష్టకార్య భారంలో భగవదాశీర్వాదం మనకు లభ్యమగుగాక!"

ఈ ప్రసంగానంతరం, ఫ్లెన్స్ బర్గ రేడియో మూడు నిమిషాలు మౌనం వహించింది.

చక్రవర్తి కృతజ్ఞత

జర్మనీని పరాభూతంచేసి సంపూర్ణ విజయం సాధించినందుకు బ్రిటిష్ చక్రవర్తి ప్రత్యేక లేఖ ద్వారా జనరల్ ఐసెన్‌హోవరకు బ్రిటిష్ ప్రజలందరి తరఫున కృతజ్ఞతను తెలియజేశాడు.

మే 8 వ తేదీన దేశమంతటా విజయ దినోత్సవ వేడుకలు జరుగుతవి.

జర్మన్ నౌకల లొంగుబాటు

జర్మన్ నావికాబలాల పశ్చిమోత్తరేనుల లొంగుబాటు విషయమై యుద్ధ విరామ పత్రంలో బహు జాగ్రతగా పొందుపరచినట్లు తెలుస్తున్నది.

ఈ యుద్ధంలోకంటే గత యుద్ధంలోనే ఎక్కువ నావికాబలం మిత్రరాజ్యాలకు లొంగిపోవలసి వచ్చింది. స్కాట్లాండు ఉత్తరతీరానికి ఆవలగా స్కాపాఫ్లో వద్ద లొంగుబాటువార్తవిని జర్మన్ నౌకలు ఆత్మవిధ్వంసన చర్యలు జరిపినవి. ఈసారి అట్లాంటిపని జరగకుండా జాగ్రత పడుచున్నారు.

'ఆరు సంవత్సరాల యుద్ధాంతం'

రాయిటర్ మిలిటరీ విలేఖరి జాన్ కింబీ 'యుద్ధవిరామాన్ని' గురించి ఇలా వ్రాస్తున్నాడు. "ఇప్పటికి దాదాపు ఆరు సంవత్సరాలనుంచీ జరుగుతున్న యుద్ధం సమాప్తమైంది."

ఇది చరిత్రాత్మకమైన లొంగుబాటు. దాదాపు ఒకకోటిమంది జర్మను సైనికులు మిత్రరాజ్యాలకు ఖైదీలుగా చిక్కుతారని అంచనావల్ల తెలుస్తున్నది. కొన్ని సంవత్సరాలపాటు ఈ నాజీ సైనికులందరు ఖైదీలుగానే వుండిపోవలసివస్తుంది. శాంతి ఒడంబడికపై సంతకాలు జరిగేవరకూ శత్రు సైనికులందరూ ఖైదీలుగా వుండాలి. ఈ ఒడంబడిక కుదరటానికి ఇంకా చాలా కాలం పట్టవచ్చు.

వ్యవసాయం సాగించి మన్యయూరపులో ఆర్థిక చిక్కులు తొలగించడానికై కొంతమంది యుద్ధఖైదీలను వినియోగించవచ్చు. యుద్ధంలో నాశనం చేసిన ప్రాంతాల పునర్నిర్మాణానికై కొంతమంది జర్మను సైనికులను ఉపయోగించవలసివుంటుందని రష్యనులు ఇదివరకే ప్రకటించారు. వివిధ యుద్ధఖైదీల శిబిరాలను గాలించి ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి అనువైన వారినే ఎన్నుకోవడం అవసరమని రష్యనుల ఉద్దేశం.

జకోస్లోవేకియాలో జర్మను సేనలపై ఆధిపత్యం వహిస్తున్న మార్షల్ ఎర్నెస్టు ఫాన్ షోర్నర్ తన సేనలన్నీ జనరల్ పాటన్ బలాలకు లొంగిపోవాలని ఉత్తర్వు జారీచేయవచ్చు. జనరల్ పాటన్ అందుకు నిరాకరించి, రష్యనులకే లొంగిపోవలసిందని కోరవచ్చు.

చానెల్ దీవులలోనూ, క్రీట్లో, లాట్వియాలలోనూ వున్న జర్మనుసేనలు అడ్మిరల్ డొనిట్జ్ ఉత్తర్వును పాటించి లొంగిపోతాయో లేదో చూడవలసి వున్నది."

బ్రిటిషు చక్రవర్తి సాయంత్రం 7 గంటలకు ప్రసంగిస్తాడు.

డొనిట్జ్ ప్రకటన అర్థం

లండన్, మే 7: అడ్మిరల్ డొనిట్జ్ ఉత్తర్వు అర్థం వాస్తవానికి ఐరోపాయుద్ధం సమాప్తమైనట్లే- డొనిట్జ్ మే 1 వ తేదీన అధికారంలోకివచ్చి, ఆక్రితంరోజున హిట్లరు తనను వారసుడిగా చేసిపోయాడని చెప్పాడు. హిట్లరు మృత్యువార్త బహిఃప్రపంచానికి వెల్లడైంది.

డొనిట్జ్ ముఖతఃనే-జర్మనుసైన్య శేషానికి ఇతడే అస్త్రసన్యాసం చెయ్యమని చెబుతాడని లోకం అనుకుంది.

కౌంట్ బెర్నాడొట్టెతో సంధి రాయబారాలు సాగిస్తున్నారని ఆమధ్యన హిమ్లరు వెలుగులోకి వచ్చాడు. డొనిట్జ్ ప్రకటనతో మళ్లీ అతనిమాట వినబడలేదు. మటుమాయమయ్యాడు. తీవ్రముగా పోరుతున్న యుద్ధ సైనికులపై ఇతని ఉత్తర్వు ఎంతవరకు పనిచేస్తుందో అగిచూడాలి. అని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

డొనిట్జ్ ఆజ్ఞల ప్రాగ్ రంగసేనాని ఉల్లంఘన

"మీారన్న శరణు మాకు వర్తించదు." అని జకోస్లోవేకియాలో పోరుతూన్న జర్మను సేనాధిపతి డొనిట్జ్ ఆజ్ఞలకు సమాధానంగా చెప్పినట్లు జర్మనువశంలో ఉన్న ప్రాగ్ రేడియో చెప్పింది.

పై ప్రకటన పూర్తి పాఠమిది:- "అచ్‌టంగ్, ఇది ప్రాగ్ రేడియో నిలయం. బొహీమియా, మొరేవియాలలోని జర్మను అధిష్ఠానవర్గం ఇట్లా చెబుతోంది. రైష్ ప్రభుత్వం నిర్బంధంగా రష్యనుసేనలకు శరణన్నదని ఫ్లెన్స్‌బర్గులోని శత్రురేడియోద్వారా ఈ మధ్యాహ్నం వచ్చింది. అది వాస్తవానికి విరుద్ధమనీ, పోరాడ సంకించుచున్న సేనల భంగపుచ్చటానికే కావలసింగా శత్రువులు ప్రచారం చేస్తున్నారనీ తెలుసుకోవాలి. రైష్ ప్రభుత్వం ఒక పాశ్చాత్య రాజ్యములతో మటుకే పోరాటనని అస్త్రాలను విసర్జించింది. తూర్పునవున్న మన జర్మనులను రక్షించేదాకా, మాతృదేశం పోవటానికి భద్రమార్గం సమకూరేదాకా మేము అస్త్రసన్యాసం చేసేదిలేదు."

పై ప్రకటన వెంటనే జర్మన్ భాషలో గూడా వినిపించారు.

శరణు ప్రశంసలేదు

లండన్, మే 7: ఇవాళ వచ్చిన జర్మను ప్రకటన పూర్తిగా యథాప్రకారంగానే ఉన్నదిగాని శరణు ప్రశంస ఏమీ అందులో కనిపించదు.

"ప్రాచ్యరంగ దక్షిణభాగంలో ఆలమాన్ రంగానికి ఉత్తరానికి మధ్య ప్రాడెంఛాల్ లోయలోకి ఆలఘాన్ ముఖంగా రష్యన్లు పెద్ద బలాలతోవచ్చి మనసేనలకు గండికొట్టారు" అని ఆ ప్రకటన చెబుతోంది.

ప్రాగ్‌లో నాజీల లొంగుబాటు
బొహీమియాలో కూడా

లండన్, మే 8: ప్రాగ్ నగరంలోనూ, బొహీమియా అంతటను వున్న నాజీసేనలు కూడా బేషరతుగా లొంగుబాటుకు అంగీకరించినవని ప్రాగ్ రేడియో ఈ ఉదయం ప్రకటించినది.

భారత సేనాబలం
మిత్రకృషికి తోడ్పాటు

రణతంత్రరీత్యా భారతదేశం పటుత్వస్థానంలో ఉంది.

ఆర్థికశక్తికి భారతదేశం మూలస్థానంగా ఉంది.

ఈ యుద్ధానికిముందు భారత సైన్యంలో 182 వేలమంది సిపాయిలుండేవాళ్లు. ఈ నాడు 20 లక్షలమందికిపైగా ఉన్నారు. కింగ్సు కమిషన్‌డ్ ఆఫీసర్లూ, వైస్రాయి కమిషన్ ఆఫీసర్లూ అనే రెండు ఉద్యోగిహోదాలకు తగినట్టుగా హెచ్చుమంది చేరారు. ఇండియన్ మిలిటరీ ఎకాడమీలో యుద్ధానికిముందు రెండువందల మంది తరిబీయతు అవుతూంటే ఆతరువాత 600 దాకా తయారు అవుతూ వచ్చారు. ఇవేకాక ఆఫీసరు శిక్షణాలయాలు కొన్ని కొత్తగా పెట్టారు. యుద్ధారంభాన భారతీయ సైనికోద్యోగులు 400 మాత్రం. ఇప్పుడు 10 వేలమంది. కింగ్సు కమిషన్‌డ్ ఆఫీసర్లలో ఇప్పుడు ఇద్దరిలో ఒకరు భారతీయులు.

చిన్న చిన్న రణభూమి ఎత్తుబడా చేర్పుతారు. ఆటవీయుద్ధకాలంలో సైనికోద్యోగులకు తరిబీయతు నేర్పేవారు, ఇవికాక, విమానవిధ్వంసక శిక్షణ శిక్షణాలయాలు పెట్టి, నేర్పారు.

కవచదళాలు

1937 లో అశ్వికదళాన్ని యాంత్రమయం చేయడం మొదలుపెట్టారు, 1941 నాట్కి కొని పూర్తికాలేదు. అప్పటికి ఆఖరి అశ్వికదళం అంతరించింది. 1942 నుంచీ, దానిస్థానే కవచదళం వచ్చింది.

ఈ యుద్ధంవల్ల ఫిరంగుల దండును చాలా వృద్ధిచేసి విస్తరించారు.

సాంకేతిక దళం

ఈదళం 1922 లో ఏర్పడింది. యుద్ధారంభాన ఎంతో విరివిగా పెంపుచేయవలసి వచ్చింది. నవీనమైన వైర్‌లెస్, టెలిఫోను టెలిగ్రాం సందేశ యంత్రాల మర్మాలు తెలుసుకోవలసివచ్చింది.

గాలిగొడుగు దళాలు

ఇందులో చేరిన దేశీయులు నేర్పుతో మెలగుతున్నారు. ఈ గాలిగొడుగుల్ని, దేశంలోనే, ఇక్కడ తయారైన పట్టుతోనే తయారుచేశారు.

దేశానికి ఈశాన్యాన బర్మా సరిహద్దున అంతా కొండసీమ అడవిమయం, రస్తాలు లేక్కువ. అప్పుడు, వాయవ్యాన తయారుగా ఉంచిన పశుదళాలకు తోడు ఇంకా కొన్ని కొత్తదళాలు సిద్ధంచేయవలసి వచ్చింది. 60 వేల పశువులను ఈ యుద్ధంలో కైంకర్యంకోసం తోలారు.

మిలిటరీ వైద్య సిబ్బందీల నన్నింటిని, ఏకంచేసి సేనావైద్యదళాన్ని 1943 లో ఏర్పరచారు. 1943 మధ్యకు 300 కు పైగానే పెద్ద రకపు (రణ) క్షేత్ర వైద్యదళాలు తయారైనవి.

ఈ కొత్త దళాలకోసము వైద్యాలయాలకోసము ఉపచారకా (నర్సింగ్) దళాలున్నూ ఏర్పాటైనవి. అస్సాంలో ఫేజుల్లోని మలేరియా రుగ్మత 1944 వచ్చేసరికి సగానికి సగం తగ్గిపోయింది.

సర్వదుంచాల దళాలు

ప్రత్యేక ప్రావీణ్యం అవసరమయ్యే దళాలకు చెందకుండా బాహుళ్యంగా ఈ కాలపు యుద్ధనిర్వాహంలో కలిగే వివిధ కార్యాలను నెరవేర్చుడానికి ఎప్పుడవసరమైనా సిద్ధంగా ఉండేందుకని 1939 లో ఈ దళాన్ని ఏర్పరిచారు.

సహాయక స్త్రీ దళాలు

టెలిఫోన్, వైర్లెస్ కచ్చేరీల్లోను, మామూలు కచ్చేరీల్లోను, వైద్యాలయాల్లోను, యుద్ధానికి పనికివచ్చే సిపాయిలు, సాంకేతిక ప్రవీణులు కట్టుబడి పోకుండా వారిని తప్పించి వారిస్థానే స్త్రీలు పనిచేయడాని కనువుగా ఈ దళం ఏర్పరిచారు. ఇందులో 10 వేల మంది చేరారు. వెయ్యిమంది ఉద్యోగినీ ప్రాయాన ఉన్నారు.

ప్రవాసి దళాలు

సైన్యంలో సుమారు 430 వేలమందిని విదేశ రంగాలకు పంపారు. తూర్పు ఆఫ్రికా, సూడన్, ఎరిట్రియా, అబిసీనియా, పశ్చిమ మరణ్యం, ట్యునీషియా, ఇటలీ, సిరియా, పర్షియా, ఇరాక్, మలయా తూర్పుదీవులు, బర్మా, హాంకాంగ్ ప్రాంతాలలో ఈ సైనికులు శౌర్యంతో పోరాడి కీర్తిసంపాదించారు. ఎక్కడయుద్ధంచేసినా భారతసైనికులు ప్రతాపవంతులనిపించారు.

ఇంతవరకూ యుద్ధసమయంలో 2468 పతకాలు భారత సైన్యానికి, భారత సంస్థాన బలగాలకు లభించినవి.

14 వ సైన్యం చాలావరకు భారతీయులమయమే. ఈ సైన్యం బర్మాలో వీలైనచోట్లల్లా శత్రువుతో పోరాడుతున్నది.

యుద్ధానికి పూర్వంకన్న పరిమాణం 20 ఇంతలు పెద్దదైనవి. ఓడలు, సరంగులు, శిక్షణాలయాలు అన్నీ విస్తరించినవి. యుద్ధారంభాన 1200 మంది ఉన్న సిబ్బందీ 1944 మొదట్లో 30 వేలకు పెరిగింది.

నౌకాబలాలకు కోస్తాదళం విడిదిదళం, స్త్రీదళం మొదలైన ఉపాంగాలున్నవి. అవసరమైన శిక్షణయావత్తూ సమగ్రంగా నేర్పడానికి అనుబంధంగా సాంకేతికశిక్షణాలయాలు పెట్టారు.

విమాన దళం

200 మంది వైమానికులున్న దళం కొద్ది సంవత్సరాల్లో 27 వేలమంది సిబ్బందితో విస్తరిల్లింది. 10 స్క్వాడ్రన్‌లకుపైగా ఉన్నవి. ఇవి జపానువారివిమానసేనాక సరిహద్దు రాష్ట్రప్రాంతాలనకూడా విహరించినవి.

డొనిట్జ్
(1-వ పేజీ తరువాయి)

నిస్సహాయుడైపోయి ఏమీ చేయలేకపోయినాడు.

1941 లో రెండుపర్యాయములున్నూ, 1943 లో రెండుపర్యాయములున్నూ కొంతలోకొంత జయించినాడనే చెప్పవచ్చును. అయితే అతని జయప్రాప్తికి అవసరములయిన సబ్‌మెరైనులు అతనికి అందలేదు. అంతేకాదు. బ్రిటిషువారికి ఉన్నట్లుగా నౌకాబలముకు సుశిక్షితులయిన నావికులు లేరు.

అతను హిట్లరు అనుచరులలో అగ్రగణ్యుడు. హిమ్లర్ తలబద్దలు కానికి సిద్ధపడుతూఉండే ఎన్నో పన్నాగాలు డొనిట్జ్ పన్నినాడు. కాని ప్రయోజనము లేకపోయింది. నిస్సహాయుడు అయినప్పటికిన్నీ తప్పు అంచనాలు వేసుకొని అత్యంత ధైర్య సాహసాలతో పోరాడినాడు.

ప్రపంచాన్ని దాదాపు ఆరు సంవత్సరాలపాటు మారణహోమంలో ముంచివేసిన హిట్లర్, ముసోలినీ.

ద్వితీయ ప్రపంచసంగ్రామ ప్రారంభ దశలు

[1931 నుంచీ 1939 వరకూ]

జపాన్ సేనలు 1931 సెప్టెంబరు మాసములో మంచూరియాను ఆక్రమించుకొంటూ ఉన్న సమయములో జర్మన్ ఎన్నికలలో హిట్లరు పోటీచేస్తూ ఉన్నాడు. 1930 సెప్టెంబరు ఎన్నికలలో జర్మన్ రీచ్‌స్టాగులో నాజీలు 107 స్థానాలను సంపాదించుకొన్నారు. జర్మనీలో అది రెండో పెద్ద పార్టీ అయింది. 1932 జులయి మాసము ఎన్నికలప్పుడు "అజ్ఞాల్ఫ్ హిట్లరు మహాబలవంతుడు" అనే నినాదాలు బయలుదేరినవి. నాజీలు 230 స్థానాలు సంపాదించారు. పెద్దపార్టీ అయింది. అయినప్పటికిన్నీ రీచ్‌స్టాగులో అల్పసంఖ్యాకులే.

హిట్లర్ ఆనాడు-ఈనాడేకాదు ఏనాడున్నూ ద్వేష పూరితుడు. వర్సైల్స్ ఒడంబడికను రద్దుచేసినవారిని ద్వేషించినాడు. దానిమీద దస్త్రకుచేసి 1930 వ సంవత్సరమువరకు ...

... రంగముగానే చేసినాడు. విమానాలతో పాటు భూమిమీదను పోరాటము సాగించడానికి యంత్రాలను నిర్మించడమున్నూ జరిగింది.

ఒకసంవత్సరము అయ్యేసరికి జర్మన్ పటాలాలు బయలుదేరినవి. వాటి స్థాకశు యూరప్‌పు వణికింది.

రైన్ ఆక్రమణ

1936 వ సంవత్సరము మార్చి 7 వ తేదీన రైన్‌నదీ ప్రాచ్య ప్రాంతానికి తన పటాలాలను హిట్లరు నడిపించినాడు. ఆ ప్రాంతము అంతా వర్సైలిస్ సంధి ప్రకారము మిలటరీ ఉద్యాసన ప్రదేశము. 1925 వ సంవత్సరములో జరిగిన లోకార్నో సంధి ప్రకారము ఫ్రాంసు బెల్జియముల పూర్వ సరిహద్దులు క్షేమముగా ఉంచవలెననీ, అందుకు విరుద్ధముగా ఫ్రాంసు దేశమువారు సోవియట్టులతో ఒడంబడిక చేసుకొన్నదనే మిషతో లోకార్నో పత్రము మీద జర్మనీ దస్త్రకు చేసినప్పటికిన్నీ ధిక్కరించవలసి వచ్చింది అని హిట్లరు అన్నాడు. ... అయితే బ్రిటన్-ఫ్రాంసులు ... యుద్ధము విషయములో చిక్కుకొనిపోయి యున్నవి. అదేసమయములో గోరింగ్ పోలెండును రష్యామీద యుద్ధము చేయడానికి హిట్లరుతో చేరమని నిస్సంగ్రహంగా కోరాడు. హిట్లరు కమ్యూనిజమును విపరీతముగా ద్వేషిస్తూ దానిమీద యుద్ధానికి దిగుతానన్నట్టుగా చెప్పుతూ ఉన్నాడు. పోలెండ్ అప్పటికే ... ఫ్రెంచివారితో సఖ్యముచేసుకొన్నది. 1937 లో ...

విలటరీపరతులప్రతిపుటన

...

బ్రిటను-ఫ్రాంసు యుద్ధప్రకటన

"హిట్లరుతత్వము నాశనంచేయాలి: గత్యంతరంలేదు"

—ఛేంబర్లేను

3-9-39 తేదీ ఉదయం 11 గంటలకు ఇంగ్లండు జర్మనీపై యుద్ధమును ప్రకటించెను

సాయంత్రం 5 గంటలకు ఫ్రాన్సు జర్మనీపై యుద్ధమును ప్రకటించెను

ఉదయం 11 గం॥ అయిన తోడనే ఛేంబర్లేనుగారు ఉదయం చేసిన రేడియో ప్రకటన

జర్మను విమాన దండయాత్ర

1939, సెప్టెంబరు 3 వ తేదీన—జర్మనీపై ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలయుద్ధ ప్రకటన—వార్తాప్రచురణ

1940 మెరుపు యుద్ధం

యూరప్‌యుద్ధంలో రెండవఅధ్యాయం

... అయినన నిర్మాణము చేస్తున్నాడు. బ్రిటిషువారికిన్నీ, ఫ్రెంచివారికిన్నీ ఎక్కువగా యుద్ధ సామగ్రులను సన్నద్ధముచేసుకొంటున్నారని చెప్పవచ్చును. స్పెయిన్ పోరాటము సాగుతూనేఉంది. ముసులోని హిట్లర్‌లు ఉభయులున్నూ ప్రత్యక్షముగా అందులో పాల్గొనగానే ఫ్రాంకో సేనాని బలవంతుడు అయినాడు. స్పెయిన్ పోరాటమూ ప్రజాసత్తాక రాజ్యాల విధ్వంసానికి పూనుకొన్నది. ఇంతలో 1938 సం॥ ఫిబ్రవరి 12 తేదీన ఆస్ట్రియా చాన్సలర్ షూష్‌నిగ్‌ను హిట్లరు ... అప్పటికి అయిదు సంవత్సరాలబట్టి ఆస్ట్రియాలో నాజీబలాన్ని సమకూర్చుకొన్నాడు. నాజీ ఖైదీలను విడుదలచేయవలెననీ కొంతిమంది నాజీలను మంత్రివర్గములోకి తీసుకోమని షూష్‌నిగ్‌ను హిట్లరు కోరాడు. అట్లా అంగీకరించకపోయేట్లయితే జర్మనీ సేనలు ఆస్ట్రియామీదికి దండయాత్రకు బయలుదేరుతవని కూడా బెదిరించాడు.

నార్వేరాజ నిర్గమనము

... నార్వే ప్రభుత్వము జూన్‌మాసము 7 వ తేదీన నార్వేదేశము వదలిపెట్టినారు. నార్వేపటాలాలకు మందుగుండు సామగ్రి అయిపోయింది. అందువల్ల వారు జర్మనులకు దేశమును వదలివేయవలసి వచ్చింది.

ఏప్రిల్ 9 వ తేదీన అనగా నార్వేదేశము ముట్టడిఅయిన రోజున నార్వేదేశపు నౌకలు 1024 న్నూ 200 టాంకర్లున్నూ సముద్రాలలో సంచారము చేస్తూఉన్నవి. ఇవి ముత్తము నౌకాబలము నూటికి తొంభైపాళ్లు ఇవన్నీకూడా ప్రభుత్వము వారు కోరినట్లుగా బ్రిటిషురేవు పట్టణాలను చేరుకొన్నవి.

నార్వేయుద్ధము రెండుమాసాలు పట్టింది. హిట్లరు రష్యామీదికి దండయాత్రకు బయలుదేరే లోపల ఏ దేశాన్ని జయించడానికిన్నీ ఇంతకాలము పట్టలేదు.

బ్రిటను-చర్చిల్

జర్మనులకున్నూ మిత్రరాజ్యాలవారికిన్నీ నార్వే పోరాటము అంతా ఒక ఆటగా తోచింది. కాని బ్రిటనులో ప్రధానామాత్యుడు ఛేంబర్లేను మీద అవిశ్వాసము హెచ్చు అయిపోయింది. మే మాసము 10 వ తేదీ వచ్చేసరికి ఛేంబ...

(7 వ పేజీ చూడుడు)

... పోలాండ్ కలై పట్టణాలు జర్మనులవశము అయిపోయినవి. అక్కడ అపాయస్థితిలో పడిపోయింది. ... బెల్జియముపైపు జర్మనులు తిరిగినారు. లియోపోల్డ్‌రాజు తల ఒగ్గినాడు. ...

(7 వ పేజీ చూడుడు)

జర్మనీకి ప్రతికూలముగా యుద్ధగతిలో మార్పు

... 1942-43 లో ... జర్మనీ వినుక్త ఇటలీ ప్రాంతము మిత్రరాజ్యాలతోపాటు తయారయినది. ఇక జర్మనీ పూర్వప యుద్ధరంగముతోనూ పశ్చిమ బ్రిటిషు విమానాశ్రయ స్థానాల బాంబులు ... నిలచినవి. ... మిత్రరాజ్యాలవారు ... బలవంతులయినారు.

అమెరికన్ - బ్రిటిషు - కనేడియన్ సైనికాధికారులందరూ వాషింగ్‌టన్‌లో సమావేశము అయిన పూర్వ పద్ధతులను ఆలోచించి నిర్ణయించుకొన్నారు. సముద్రాలమీద యుద్ధనౌకలూ, ఆకాశములో విమానాలు ఏకకాలమందు బయలుదేరవలెననుకొన్నారు. అట్లాంటిక్ మహాసముద్రములో ... విమానాలు బయలుదేరవలెనని వాషింగ్‌టన్‌నుంచే ప్రకటించినారు. అమెరికను నౌకానిర్మాణ కార్యాగారాలు ఎంతో అభివృద్ధి అయిపోయినవి. ...

... రష్యాపై యుద్ధప్రకటన ...

రష్యాల దండయాత్ర

రష్యావారు ఒక్కుమ్మడిగా జర్మనీమీదికి దండయాత్రకు బయలుదేరినారు. జులయిమాసము అంతము అయ్యేసరికి రష్యాలు పోగొట్టుకొన్న ప్రాంతాన్ని అంతా జయించుకొన్నారు. అంతటితో ... ముందుకు సాగిపోయి ... జయించినారు. ... స్వాధీనము చేసుకొన్నారు. ... జర్మనుల స్వాధీనములోఉన్న బలిష్ఠ ప్రాంతాలన్నిటినీ వశపర్చినారు.

జర్మనుల రెండుపోటాలు

యుద్ధములో జయము వస్తున్నకొద్దీ మిత్రరాజ్యాలవారి రాజకీయమైత్రి ఇంకా ఎక్కువ కొవవము మొదలుపెట్టింది.

యునైటెడ్ స్టేట్సు రష్యా బ్రిటను విదేశాంగమంత్రులు మాస్కో పట్టణములో సమావేశము అయినారు. ...

రష్యాపై యుద్ధప్రకటన

జర్మనీకివ్యతిరేకంగా అమెరికాకృషి

నౌకాబలము విషయములో ఇంగ్లీషువారు ఫ్రెంచివారు భాగస్వాములుగా ఉన్నంతకాలమూ మధ్యధరా సముద్రములో మిత్రరాజ్యాలవారి బలము ఏ మాత్రమున్నూ కుంటుపడలేదు. ఫ్రెంచివారు జర్మనులకు తల ఒగ్గడముతో మధ్యప్రాచ్యములో బ్రిటిషు నౌకాబలము బలహీనము అయిందనే అనవచ్చును. ముసోలినీకి అవకాశము దొరికింది. ఇటలీబాంబర్లు ... బయలుదేరినవి. బ్రిటిషు సేనలు అక్కడికి సరఫరా చేయడానికి వీలు లేకుండాపోయింది. ఆఫ్రికా దక్షిణాన గుడ్‌హోపు అగ్రముదాకా పోయి అక్కడనుంచి ఈజిప్టుకు బ్రిటిషు సైనికబలము చేరవలసిన దురవస్థ ప్రాప్తించింది. అంటే 11530 మైళ్లు బ్రిటిషు దేశమునుంచి సైనికబలము పోవలసివచ్చింది. ... కనిపించినాడు. బ్రిటిషునౌకల కన్నా యిటాలియన్ నౌకలు బలవత్తరములుగా కనిపించినవి. అయితే విచిత్రమైన విషయము ఏమంటే ఇటాలియన్ నౌకలు తమ బలాన్ని వినియోగించడము మానివేయడము.

